# <u>పత్రికా ప్రకటన</u>

తేది.24.08.2017.

## <u>*భవానీపురం ఏ.టి.ఎం. దొంగలు అరెస్ట్*</u>

ది.12.07.2017న విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రాంబే రోడ్డు, అక్షరా స్కూల్ దగ్గరలోని, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.టి.ఎమ్‌ను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎ.టి.ఎమ్. కేంద్రంలోకి పలు మార్లు ప్రవేశించి ఏ.టి.ఎం. యంత్రం పైడోరును నకిలీ తాళంతో తీసి, వెంట తెచ్చుకున్న ఎ.టి.ఎమ్ కార్డు ఉపయోగించడం ద్వారా రూ.72,000/-ల నగదు డ్రా చేయడం జరిగింది. ఈ కేసులో దొంగతనానికి పాల్పడిన నిందితుల్లో నలుగురు నిందితులను ది.24.8.17న పి.టి. వారెంట్‌పై భవానీపురం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

ది.13.07.2017న జరిగిన సంఘటపై భవానీపురం సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ఏ.టి.ఎం. కేంద్రంలో సీసీ టివి నివిడి ద్వారా దొంగతనాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంతో పాటు ప్రచార మాధ్యమాల ద్వారా నిందితుల చిత్రాలను విడుదల చేసి ఈ కేసును అన్ని కోణాల్లో పరిశోధించడం జరిగింది.

ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం, రాయ్‌బరేలీ జిల్లా, లాల్‌గంజ్ మండలం, తేజ్‌గావ్ గ్రామినికి చెందిన గౌరవ్‌సింగ్ (27), ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం, కాన్పూర్, హరిజింధర్ నగర్‌కు చెందిన అభిషేక్ సింగ్ చందేల్ (23), ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం పతేపూర్ జిల్లా, ఘర్వాసీపూర్ అండీపూర్‌కు చెందిన దేవేందర్ సింగ్ (26) మరియు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్ సిటీ, ఛౌరహాకు చెందిన అజ్మత్‌ఖాన్ అలియాస్ ఆరీఫ్ (24)లు నలుగురు నిందితులు కలసి వివిధ ప్రాంతాలను సందర్శించే నిమిత్తం ఉత్తర్‌ప్రదేశ్ నుండి బయలుదేరి బెంగుళూరు, అక్కడి నుండి చెన్నైకు చేరుకుని అక్కడ అభిషేక్ స్నేహితుడైన షోభిత్‌కుమార్ అనే వ్యక్తిని కలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరిన ఐదుగురు నిందితులు మధురై, కోయంబత్తూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలను సందర్శించి ది.12.7.17న అర్ధరాత్రి సమయంలో విజయవాడ చేరుకున్నారు.

జల్సాలకు అలవాటుపడిన నిందితులు సులబంగా డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించాలనుకుని ఏ.టి.ఎం. కేంద్రంలో దొంగతనం చేద్దామని ఒక నిర్ణయానికి వచ్చారు. షోభిత్‌కుమార్‌కు ఏ.టి.ఎం. కేంద్రంలో ఏ విధంగా నేరం చేయవచ్చనే సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున పై నలుగురు వ్యక్తులతో కలసి ది.12.7.17న అర్ధరాత్రి సమయంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సెంట్రల్‌బ్యాంక్‌కు చెందిన ఏ.టి.ఎం. కేంద్రంలోకి పలుమార్లు ప్రవేశించి దొంగతనం చేయడం జరిగింది.

నిందితులు ముందుగా వెంట తెచ్చుకున్న ఏ.టి.ఎం. కార్డును ఉపయోగించి కావలసిన డబ్బును ఎంటర్ చేస్తారు. యంత్రంలో నుండి డబ్బు బయటకు వచ్చే సమయంలో యంత్రం యొక్క పైన డోరు తెరచి, విధ్యుత్ సరఫరాను నిలిపివేసి, డబ్బును తీసుకున్నారు. డబ్బు తీసుకునే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం ద్వారా ఏ.టి.ఎం. కార్డుదారుని ఖాతాలో నుండి నగదు విత్‌డ్రా అయినట్లు చూపించదు.

ఈ నేపథ్యంలో విజయవాడ భవానీపురం ఏ.టి.ఎం.లో చోరీ చేసిన అనంతరం నిందితులు విశాఖపట్నం సిటీ చేరుకుని అక్కడ ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు ఏ.టి.ఎం. కేంద్రాలలో నేరాలు చేయడం జరిగింది.

ఈ కేసులో గౌరవ్‌సింగ్, అభిషేక్ సింగ్ చందేల్, దేవేందర్ సింగ్ మరియు అజ్మత్‌ఖాన్ అలియాస్ ఆరీఫ్‌లను అరెస్ట్ చేయగా షోభిత్‌కుమార్‌ను పట్టుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

-- xx --